Regd No. H NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 30-1-76

ఫోటోగ్రాఫర్లకు కెమెరాప్రియులకు
శుభవార్త
మీ అభిరుచులకు అనువైన అన్ని
ఫోటోవస్తువులకు
సుదర్శన్
ఫోటోగ్రాఫిక్స్
ప్రారంభం
5-2-76 నా 3-30 గంటలకు
(మాధవా స్టోర్స్ ఎదురుగ)
గుంటకోడ్డు – నెల్లూరు.

ప్రజాశక్తి

స్థాపకులు : నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 5

తగ్గుతున్న ధరలతో
సహకరిస్తున్న హోటల్
హోటల్ శాంతిభవన్
స్వీట్ హోం
విజయమహల్ సెంటర్ - నెల్లూరు
మా తృతీయ వార్షికోత్సవ
సందర్భమున
ఫిబ్రవరి 1 నుండి
అన్ని తగ్గింపుధరలే

ఉత్సవాల నిస్తేజానికి ఉద్యోగులే కారణమా?

మా హైదరాబాదు విశేషం

జరిగిన వారంఅంతా ప్రధాని ఇందిరాగాంధి పదేళ్ళ పదవి నిర్వహణ ఉత్సవాల సందడితోనే గడిచిపోయింది. తర్వాత రెండురోజులకే వచ్చింది రిపబ్లిక్ దినోత్సవం.

నిజానికి ప్రధాని ఇందిర పదవికి వచ్చి పదిసంవత్సరాలయిన లెక్కకంటె, అత్యయిక పరిస్థితి ప్రకటించిన దరిమిలా సాధించిన ప్రయోజనాల ప్రచారమే యీ రెండు ఉత్సవాలలో ప్రాధాన్యం వహించింది. అత్యవసర పరిస్థితి ప్రకటించక ముందే స్మగ్లర్లపై పెద్దయెత్తున దాడి సాగింది. రాజీవన్ను ఎగవేసినవారైన, నల్లధనస్వాములైన దాదులు తీవ్రతరమయినాయి. వాటి సత్ఫలితాలు మాత్రం అత్యవసరపరిస్థితి ప్రకటన తర్వాతనే జాతికి లభించాయి. ఇందిరాగాంధి పదవిలోకి వచ్చిన తర్వాత మొదటి అయిదేళ్లు ఆమె పదవిలో నిలదొక్కుకోవడంతోనే సరిపోయింది. దానికితోడు సరిహద్దు ప్రమాదాలనుండి అప్రమత్తతతో దేశాన్ని రక్షించుకోవడం, బాంగ్లాదేశ్ నిర్మాణానికి కృషిచేయడం మొదలైనవాటితోనే సరిపోయింది.

అంతరంటె ఘనమయినది అంతఃశత్రువులనుండి తనను తాను రక్షించుకోవడం. రాష్ట్రపతి ఎన్నికల్లో గిరి, సంజీవరెడ్డి పోటీ కాంగ్రెసులో తనతో పాటు ఉండేవారెవరో తేల్చుకోవడానికి మంది అవకాశం యిచ్చింది. తనతోవున్న వాళ్ళంతా అధికాభిలాషులని ఆమె యీనాటికికూడా విశ్వసిస్తుందని అనుకోవడం భ్రమ.

అందుకనే గత పాతికసంవత్సరాలలో వాగ్దానాలుగానే మిగిలిపోయినవన్నీ పూర్తిచేసి, భవిష్యత్ ఆర్థిక రాజకీయ సాధానికి పునాదులు వేయడానికి ఆమె పూనుకుంది. ఆదాయాలలో అంతరాలు తగ్గించడానికిచర్యలతీసుకోవటంకూడా అందులోభాగమే యీ వుత్సవాలు గతించిన పదేళ్ళ సింహావలోకనంకంటే భావిభారత దర్శనంగా పరిగణించడం ఉత్తమం.

మిగతా దేశంతోపాటు మనరాష్ట్రంలో కూడా యీరెండువుత్సవాలు అధికారికంగా జరిగాయి. ఎందుకోగాని అత్యవసర పరిస్థితివల్ల లాభంపొందిన జనసామాన్యంలో పిటి ప్రభావం కనపడలేదు.

బెంగుళూరులో సంజయ్ గాంధీ



రాజధానిలో అన్నపూర్ణ స్టుడియో ప్రారంభోత్సవంలో హైదరాబాదు పిల్మ్ సర్కిల్ ఉపాధ్యక్షుడు బి. సుబ్బరామరెడ్డి, ఎన్. టి. రామారావు, అన్నపూర్ణ, అక్కినేని నాగేశ్వరరావు, రాష్ట్రపతి ఫక్రుద్దీన్‌అలీఅహమద్, రాష్ట్రపతి సతీమణి ఆబిదాలీబేగం

చెప్పినది నిజమనిపిస్తూంది. ప్రభుత్వం తలపెట్టిన మంచిపనులు సత్ఫ

—కొరవ 5 వ పేజీలో

అనంత కాలప్రవాహంలో
పినాకిని తొలికెరటం కలిసింది

"జనవాక్యమే దేవుడి స్వరం" అన్నది ఒక నానుడి

తొలి ఏడాది మీరు చూపిన ఆదరం
మేము మరవలేం! మీకూ మాకూ
మరపురాని కొన్నితేదీలలో

జనవరి ఇరవైతొమ్మిది ఒకటి

అదే మా జన్మదినం....
ఇదే మా ప్రథమ వార్షికోత్సవం.

మీ "పినాకిని"

మరెన్నో వసంతాలు చూడాలని మీరే దీవించాలి.
కొండంత బలమిచ్చిన మీకు కోటిదండాలు.

—పినాకిని కుటుంబం.

శ్రీ కృష్ణా ఫైనాన్సు కార్పొరేషన్

(రిజిష్టర్డు)

16/99, అత్తికోట అగ్రహారం,

ట్రంకురోడ్డు – నెల్లూరు-1

బెనిఫిట్ -కం- సేవింగ్సు స్కీము

16 వ డ్రా ఫలితములు

1127 పి. అన్నమ్మ, ముదివర్తి రు 310

404 పెన్నా చంద్రశేఖరరెడ్డి నార్తురాజుపాళెం రు 310

536 అయితా విజయలక్ష్మి నెల్లూరు రు 310

కొండా రామసుబ్బారెడ్డి,

మేనేజింగ్ పార్టనర్.

నెల్లూరు 1 వ అడిషనల్ డి. ము. కోర్టులో

ఐ. ఎ. 555/75 ఓ. యస్ 360/72

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ – పిటిషనరు

4. మహమ్మద్ నజీల్ ఫాతిమా —రెస్పాండెంటు.

ఈ నెంబరు ప్రిలిమనరి డిక్రీప్రకారం ఫైనల్ డిక్రిని యిప్పించమనికోరుచు పిటిషనరు దాఖలుచేసికొనియున్న ఈ దరఖాస్తు 4-వ రెస్పాండెంటుకు నోటీసునిమిత్తం 24-2-76 తేదికి వాయిదా వేయబడియున్నది. గనుక యిందువిషయమై 4-వ రెస్పాండెంటుకు ఏదైనా ఆక్షేపణలువున్న యెడల 24-2-76 తేదినాటికి పైకోర్టుకు హాజరై తెలుపుకొనవలసినది.

—యం. మోహనరామరెడ్డి. పిటిషనరు అడ్వకేటు.

కందుకూరు డి. ము. కోర్టులో

ఇ. పి. 221/1975 ఓ. ఎస్. 7536/1973

మద్రాసు సిటి సివిల్ కోర్టు

జిల్లా బాలరామయ్య —వాది (డి. హో.)

కేశంరెడ్డి కొండయ్య వగైరా —ప్రతివాదులు (జె. డి. లు)

మ. రా. శ్రీ 2) కేశంరెడ్డి లక్ష్మీనరసారెడ్డిగారికి (తండ్రి చినకొండయ్య) సర్వంది సాకీన్:– తిమ్మారెడ్డిపాలెంగ్రామం, కందుకూరు తాలూకా, ప్రకాశంజిల్లా.

పై నెంబరు డిక్రీహోల్డరు డిక్రి బాకిని రాబట్టుకొనుటకు 2 వ ప్రతివాది అరెస్టు కోరి పై ఇ. పి. దాఖలుచేసి వున్నాడు ఇందువిషయమై 2 వ ప్రతివాదికి సి పి సి. ఆర్డరు 21 రూలు 37 క్రింద అరెస్టు నోటీసుకు తే 17-2-1976 దికి వాయిదా వేసియున్నది. కాన యిందువిషయమై 2 వ ప్రతివాదికిగల ఆక్షేపణలను పై కోర్టువారి యెదుట వాయిదానాడుఉదయం 11 గంటలకు హాజరై తెలుపుకొనవలెను లేనియెడల యక్సుపార్టీగా తీర్మానించబడును.

(బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు)

—వి. తిరుపతినాయుడు, డి. హో. త. అడ్వకేటు.

కందుకూరు డి, ము కోర్టులో

ఓ. యస్. నెం. 156 ఆఫ్ 1973

వుమ్మడిశెట్టి సుబ్బయ్య —వాది

తెనాలి పెదచినకొండయ్య వగైరాలు —ప్రతివాదులు

(1) తెనాలి పెదచినకొండయ్య S/O లక్ష్మయ్య (2) తెనాలి బ్రహ్మయ్య S/O పెదచినకొండయ్య అనేవార్లకు:

పై నెంబరున వాది మీ వగైరాలవద్ద నుండి ప్రో నో టు బా కీ రాబట్టుకొనగోరి దావా దాఖలు చేసినందుకు మీఆక్షేపణకు 17-2-76 తేదికి వాయిదావేసియున్నారు. వాయిదానాడు ఉదయం 11 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరయి మీ ఆక్షేపణ తెలుపుకొనవలెను. లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడును.

—వి. చెన్నకేశవరావు, అడ్వకేటు.

జనార్ధన్రైతు

శ్రీ రాక్షస పుష్య బహుళ చతుర్దశి

30-1-1976 శుక్రవారం

అన్యాయం అక్రమం!

విద్యుచ్ఛక్తిబోర్డుది అన్నివిధాల అక్రమము, అన్యాయము అయిపోతున్నది. సరఫరా పరిస్థితి, సమర్థతా ఏమాత్రం పెరగలేదుకాని; వినియోగదార్లను వేపుకతినడం మాత్రం పెరిగిపోతున్నది. రేట్లు పెంచబడ్డాయి; నెలనెలకు హార్సుపవర్‌కు ఇంతని సుంకం విధించబడింది; 1974లో ప్రభుత్వం రద్దుచేయ నుద్దేశించివుండిన మినిమం గ్యారంటీ మొత్తాలకు యిప్పుడు శ్రీముఖాలు జారీకాబడుతున్నాయి. ఇవి అన్యాయాలుకావా? అక్రమాలుకావా?

30-10-75 నుండి హార్సుపవరుకు నెలకు మూడురూపాయలవంతున వసూలు చేస్తున్నది. మోటారువాడినా వాడకపోయినా ఈ అపరాధం మాత్రం చెల్లించుకోక తప్పదు ఇది అన్యాయంకాదా? అక్రమం కాదా? ఈకొత్త నెలసరి అపరాధం కంటే, ఆపాత మినిమం గ్యారంటీయే మేలు! మినిమం గ్యారంటీ మొత్తానికి మించి విద్యుచ్ఛక్తిని వినియోగించుకునే వ్యవసాయదారుని ఆ మొత్తం బాధించేది కాదు; అది అతనికి భారమయ్యేదికాదు. ఇప్పటి నెలసరి చెల్లింపు విద్యుత్ వినియోగంతో నిమిత్తంలేనిది; అందులో చేరనిది; అనుచితమైనది. అందువల్లనే విద్యుత్ వినియోగదార్లయిన వేలాది వ్యవసాయదారులు హైకోర్టును శరణుజొచ్చారు; తాత్కాలికంగా చెల్లింపును తప్పించుకున్నారు. కోర్టుకుపోలేనివారు చెల్లించుకోవలసివస్తున్నది. ప్రభుత్వ కాని, విద్యుచ్ఛక్తి బోర్డుకాని ఈ సమస్యకు సంబంధించి తీర్పుచెప్పేవరకు, ఈ రుసుమును తాత్కాలికంగా నిలుపుదల చేసివుండవలసింది. ప్రజలకు సౌకర్యం కల్గించడంలో, ప్రజాభీష్టాన్ని మన్నించడంలో ముందడుగు వేస్తున్నదనుకునే వెంగళరావు ప్రభుత్వం ఈ విషయంలో ఎందుకు వెనుకంజవేసిందో ఆశ్చర్యంగా వుంది! ఇప్పటికైనా విద్యుచ్ఛక్తిబోర్డు వైఖరి నవలంబించినా, ప్రభుత్వమైనా న్యాయమైన సహాయక దృక్పథాన్ని అవలంబించాలి ఇరవైసూత్రాల ఆర్థికప్రణాళిక అమలులోవున్న ఈరోజుల్లో రైతాంగానికి ఈ సహాయం చేయడం ప్రభుత్వ కనీసధర్మం.

మినిమం గ్యారంటీకి సంబంధించి 1973లో ప్రభుత్వం రద్దుచేసింది. 1974 నుండి 19-10-75 వరకు మినిమం గ్యారంటీ మొత్తాల వసూలును నిలిపింది. నిలపడమంటే ఆ కాలానికికూడా రద్దు చేసినట్లు వ్యవసాయదార్లు భావించారు. మినిమం గ్యారంటీని 1973 లో రద్దు చేయడానికి కాని; 1974 నుండి 1975 అక్టోబరువరకు వసూలు చేయకుండా నిల్పడంలో కాని భావం, విద్యుత్తును సక్రమంగా సరఫరా చేయలేక మినిమం గ్యారంటీ మొత్తాన్ని వసూలు చేయడం అసమంజసమని, అసంబద్ధమని ప్రభుత్వమే భావించబట్టి ఆపని చేసిందని మా అభిప్రాయం. అటువంటి ప్రభుత్వం ఈనాడు అకస్మాత్తుగా బకాయీని వసూలుచేయ పూనుకున్నదంటే పొరపాటు చేస్తున్నదని చెప్పక తప్పడంలేదు. ఒక్కొకప్పుడు రోజుకు గంటసేపైనా విద్యుత్తును సరఫరా చేయలేని ప్రభుత్వం, సక్రమ సరఫరాకు వినియోగదార్లకు హామీయివ్వలేని ప్రభుత్వం, వినియోగదార్లనుండిమాత్రం గ్యారంటీ కోరడం అన్యాయమేకాదు; సిగ్గులేని విషయం! తన తప్పుకు, తన అసమర్థతకు తలవంచుకోవలసిన ప్రభుత్వం, రెండేళ్ళ తర్వాత తగుదునమ్మా అంటూ వసూలుకు పూనుకోవడం విస్మయం కలిగిస్తున్నది.

రైతు పరిస్థితి బాగలేదు ధాన్యానికి ధరలేక, వున్నదరకుకూడా కొనేవాడులేక ముమ్మరంగా వ్యవసాయం చేయడమా మానడమా అనే సంగ్దిగ్ధస్థితిలో పడివున్నాడు ఆర్థికంగా రైతు దెబ్బతినిపోయివున్నాడు. వ్యవసాయానికి విద్యుత్తును వుపయోగించుకుంటున్నది భూస్వాములేకాదు; వారికంటే ఎక్కువ మంది మధ్యతరగతి, సన్నకారు రైతులనే సత్యాన్ని ప్రభుత్వం గమనించాలి. అందువల్ల హైకోర్టు తీర్పు వచ్చేవరకు హార్సుపవరుకు నెలకు మూడు రూపాయలు వసూలు చేయడాన్ని తాత్కాలికంగా ఆపవలసిందని; మినిమంగ్యారంటీ పాత బకాయీలను రద్దుచేయవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

ఒకేఒక్కరోజులో డజను పునాదిరాళ్ళు!

మంత్రి శ్రీ ఆనంవెంకటరెడ్డి గూడూరు తాలూకాలో ఒకే ఒక్కరోజులో డజను పునాదిరాళ్ళు వేసి, రికార్డు బ్రేక్ చేసికా! కోటపోవరులు నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, శ్రీనివాసులురెడ్డి సారథ్యంలో 25 తేది ఈ పునాదిరాళ్ళ తిరణాళ్ళ జరిగింది.

చిల్లకూరులో లక్ష 95 వేతో తయారుకాబోయే రక్షిత మంచినీటి పథకానికి మంత్రి శంకుస్థాపనచేసి, గ్రామస్థులు ఉదారంగా విరాళాలిస్తే హైస్కూలు స్థాపనకు సహాయపడ్తామని వాగ్దానం చేశారు.

జిల్లావార్తలు

గునుపాడులోకూడా మంచినీటి పథకానికొక పునాదిరాయి వేశారు. దీనికి 85 వేలవుతుందట.

అట్లాగే మెట్టులో, కాపులూరులోకూడా మంచినీటి పథకాలకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. మెట్టు పథకానికి 84 వేలు, కాపులూరుకు 24 వేలు అవుతుందట. ఇవన్నీ ఇరవైసూత్రాల పథకంక్రింద కోస్తాప్రాంత అభివృద్ధి మండలి మంజూరు చేసినవి.

వాలమేడునుంచి తూపిలికి లక్ష రూపాయల ఖర్చుతో వెయ్యబోయే రోడ్డుకు ఒక రాయి వేశారు మంత్రి. తూపిలిచెరువు ఆనకట్టపని త్వరగా పూర్తయ్యేందుకు కృషి చేస్తానన్నారు.

చింతవరం, వల్లిపేడు, కోట, బుల్లా వారిపాళెంలలో హరిజనులు వ్యవసాయ సౌకర్యార్థం వదేసివేతో త్రవ్వించబోయే బావులకు మంత్రి పునాదిరాళ్ళు వేశారు.

ఆ చేత్తోనే గునుపాడు, గునుపాటిపాళెంల్లో బస్సు షెల్టర్లక్కూడా వెంకటరెడ్డిగారు శంకుస్థాపనలు చేశారు. ఎంత ఓపికండీ!

పట్టాల పంపకంకాదు- మిగులుభూమి పంపకం!

భూసంస్కరణలకు సంబంధించి వెంకటగిరి తాలూకా కొంత ముందడుగు వేసింది. అంతటా పట్టాలపంపకాలు ముమ్మరంగా జరిగిపోతుంటే, వెంకటగిరిలో భూసంస్కరణల మిగులు భూమి పంపకం జరిగింది- రిపబ్లిక్ దినోత్సవంనాడు! వెంకటరెడ్డిపల్లెలో గొరాబత్తిన నాగయ్య అనే పెద్దరైతు మిగులు భూమి రెండన్నరెకరాన్ని ఆగ్రామ హరిజనులకు ఎమ్మెల్యే శ్రీ ఓ. వెంకటసుబ్బయ్య పంచిపెట్టారు భూసంస్కరణల మిగులు భూమి పంచిపెట్టడం జిల్లాలో ఇదే ప్రథమం.

పట్టాలు అమ్ముకోకుండా సమష్టి వ్యవసాయక్షేత్రాలు

అల్లీపురంలో 48 మంది హరిజనులు 20 ఎకరాల్లో సమష్టి వ్యవసాయం చేసుకోడానికి 85 వేలతో ఒక పథకం మంజూరైంది. షెడ్యూల్డు కులాల కార్పొరేషను, సాంఘిక సంక్షేమశాఖ, స్టేట్ బ్యాంకు ఈ పథకానికి ఆర్థిక వనరి సమకూర్చాయి.

ఆ సహకార క్షేత్రాన్ని మంత్రి శ్రీ వెంకటరెడ్డి 24 తేది ప్రారంభించారు; కలెక్టరు శ్రీ సి. అర్జునరావు అధ్యక్షించారు. వచ్చిన పొలాలను గంటిసికొని అమ్ముకునే అలవాటును రూపుమాపడానికి ఈ పథకం ప్రారంభించామని కలెక్టరు అన్నారు.

శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి, స్టేట్ బ్యాంకు మేనేజరు శ్రీ ఎ. శ్రీనివాసులు, షెడ్యూల్డు కులాల సహకార సంఘం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ జి. రఘురాం వగైరాలు ప్రసంగించారు.

—తరువాయి 7 వ పేజీలో

జీవనం అంటే నీరు

"కృష్ణా గోదావర్యోర్మధ్యదేశే.....

అని ప్రతిరోజు స్మరించుకోవడం ఎందుకంటే యీ జీవనదులే మనకు జీవనాధారాలు.

జీవనం అంటే నీరు అనికూడా అర్థం

ఈ రెండు అర్థాలు ఎంతచక్కగా కలిశాయి మన తెలుగు ప్రజల జీవితంలో!

కృష్ణమీద నాగార్జున సాగరం, గోదావరిమీద పోచంపాడు ప్రాజెక్టులు తెనుగుతల్లి ముఖంమీద నిలిచిన విజయగర్వరేఖలు.

వంశధార శ్రీకాకుళం జిల్లాకు వరప్రసాది. దీనివల్ల షుమారు లక్షన్నర ఎకరాలు సాగవుతుంది.

1951–71 యీ యిరవై సంవత్సరాల్లో సేద్యపు నీటిపారుదల పథకాలమీద:

336 కోట్ల 26 లక్షలు ఖర్చుపెట్టారు.

సమాచార పౌరసంబంధశాఖ, హైదరాబాదు.

5/75-76. DIP Letter No. 1368/Advt./C 3/75

వేమన నెల్లూరు ప్రాంతీయుడే!

వేమన ఎప్పటివాడో ఎక్కడివాడో తేల్చిచెప్పడం ఈనాటికీ యిప్పటికీ అంత తేలికకాదన్నది వాస్తవమేగాని, మొన్న 25 తేది నెల్లూరు పురమందిరంలో వర్ధమాన సమాజాధ్వర్యాన, స్వర్గీయ ఏనుగు రాఘవ రెడ్డిగారి స్మృత్యంకంగా వారి సోదరుడు ఏనుగు పట్టాభిరామరెడ్డిగారు ఏర్పాటుచేసిన 'వేమన జయంతి'లో, వేమనకూ నెల్లూరికీ దగ్గర చుట్టరికం చుట్టబెట్టారు శ్రీ ఆరుద్ర. ఒకనాటి నెల్లూరుజిల్లా ప్రాంతాలైన కందుకూరు, పొదిలి డివిజన్లలో వేమన పుట్టి వుండాలని ఆరుద్ర ఆధార సహితంగా వదిలిన 'ఫీలర్' నెల్లూరీయులకు చాలా థ్రిల్లింగ్‌గానే వుండింది.

''ఊసకొండవీడు ఉనికిపట్టుమనికి
మూగచింతపల్లె మొనటివీధి.....

అన్న పద్యం ఉదహరించి రాళ్ళపల్లివారు– వేమన కొండవీటిలో పుట్టలేదన్న సాక్ష్యం దొరికేదాకా అక్కడే పుట్టాడని నమ్మ మన్నారు. కొండవీటి దగ్గర మూగచింత పల్లె కలదట. కడపజిల్లాలోకూడా ఒక మూగచింతపల్లె ఉందని అక్కడి వాళ్ళు ఒక బయలు రాళ్ళపల్లివారికి చూపించారు. అయితే మద్రాసు ప్రెసిడెన్సీ గవర్నమెంటు ప్రెస్సువారు 1924 లో అచ్చువేసిన 'లిస్టు ఆఫ్ విలేజస్'లో గుంటూరుజిల్లాలోగాని, కడపజిల్లాలోగాని మూగచింతపల్లె అనే పేరుకు దరిదాపుల్లో ఉన్న పేరేదీ నమోదు కాలేదు. చిత్తూరుజిల్లా చంద్రగిరితాలూకాలో 'మూగచింతనపల్లె' అనే జమీందారీ గ్రామం ఉంది. 'ఈ పేరుగలవూరు ఆంధ్రలో ఇంకెక్కడా లేదని' మనుపూరు కోదండ రామరెడ్డిగారికి (వేమన – పాశ్చాత్యులు) ఎవరు చెప్పారోగాని, నెల్లూరుజిల్లాలోనే (ఇప్పటి ప్రకాశంజిల్లాలో) ఒకటికాదు రెండు ఊళ్ళు వున్నాయి. కందుకూరు డివిజన్‌లో ఒక 'మూగచింతల' అనే గ్రామం నమోదు అయింది. పొదిలి డివిజన్‌లో ఒక 'మూగ చింతల' అనే జమీందారీ గ్రామంకూడా పట్టికలో ఉంది. 'ఊసకొండవీడు' పద్యానికి 'పాఠాంతరాలకు కరువులేదు' అని రాళ్ళ పల్లివారు అంటున్నా, పాఠాంతరాలవల్ల కొత్త సంగతులు తెలుస్తాయా అని పరిశోధించాలి''– ఇదీ ఆరుద్ర చూపిన ఆధారం. కందుకూరు డివిజన్‌లో మూగచింతల గ్రామం ఇప్పటికీవుంది; మూసినది ఒడ్డున ఉంది. పొదిలితాలూకాలోనూ వుంది; మూసి

> ## నెల్లూరులో–
> ## వేమన జయంతిలో
> ## ఆరుద్ర పరిశోధన

నదిలో కలిసే దొండ్లేరు ప్రక్కన వుంది.

'ఊసకొండవీడు' పద్యం యిలాగా పాఠాంతరాలనుగూర్చి చెప్తూ బ్రౌన్‌దొర సేకరించిన వ్రాతప్రతుల్లో క్రీ. 1727 లోని 325 వ పద్యంలో 'మూలచింతకడను ముందిల్లు' అని; క్రీ. 1773 ప్రతిలోని 2031వ పద్యంలో 'మూగసేతకెల్ల మొదటి యిల్లు' అని ఉన్నాయి. మెర్డొనాల్డుగారి వ్యాసంలో ''...మూగచింతలకెల్ల మొదటి వీధి, త్రోవ తెలిసినవారికి దొరుకునయ లాభంబు''అని వుంది. ఈ పద్యంలో గణ భంగాలున్నా, 'మూగచింతల' అనే పేరు గమనార్హం–అన్నారు శ్రీ ఆరుద్ర.

19, 20 శతాబ్దాలలో వేమన కీర్తిపతాకను ఆకాశవీధులకు ఎగరేసిన పరిశోధకుల కృషి, సారస్వత చరిత్రలో వేమన పద్యాలస్థానం, వివిధానువాదాలు వగైరాల పుట్టుపూర్వోత్తరాలతో ప్రారంభమైంది ఆరుద్ర ప్రసంగం–

1914 లో కట్టమంచి రామలింగారెడ్డి గారు 'కవిత్వతత్వవిచారం'లో వేమనగూర్చి రెండు డజన్ల– అక్షరాలా ఇరవై నాలుగు – వాక్యాలేరాసినా, వేమన వ్యక్తిత్వాన్ని విలక్షణత్వాన్ని చాటి చెప్పారు. ఆ తర్వాత నాలుగు పుస్తకాల క్రిందట రాళ్ళపల్లివారు వేమన గురించి సవిస్తరంగా పరిశోధన చేశారు. కట్టమంచివారు మట్టడించేదాకా తప్ప, పండితుల ఛాందసదుర్గాలు పడిపోనిమాట నిజమేగాని అంతకుముందు 75 ఏళ్ళ క్రితమే దేశంలో వేమనపద్యాలు ఎన్నోవిధాల ప్రచారంలో ఉన్నాయి 1829 లో సి. పి. బ్రౌను దొరగారి వ్యథమం వేమన పద్యాలు అచ్చువేశారు. అప్పట్నుంచి, కట్టమంచివారిదాకా వేమన పద్యాలుగాని చరిత్రగాని పదహారుసార్లు గ్రంథరూపాన వెలువడ్డాయి.

1829 లో తాను వేమన పద్యాలను ముద్రించినా, 'ఆగ్రంథకర్త బ్రాహ్మణులను అవహేళన చేసుటవల్ల, వారు ఈ గ్రంథమును ఈసడించుచున్నారు...వారు కోరినందువల్ల కాలేజి బోర్డువారు ఆ గ్రంథమును మురుగబెట్టారు. అది విస్మృతమైంది. నాకు ఏబది ప్రతులు ఇచ్చినారు. మిగతావన్నూ ఏమి అంతర్ధానమైనాయి. పదేండ్ల తరువాత వీరిని లైబ్రరీలో చెత్తకాగితాలుగా చుట్ట బెట్టి వుంచుట నేను చూచినాను. అప్పుడు వేమన పద్యములు ప్రచురించడానకు

—కొరవ 6 వ పేజీలో

పుత్ర జననం– భార్యావియోగం– పుట్టెడు దుఃఖం!

1829 జూన్ 11వ తేది నేను ఉద్యోగం నుండి విరమించుకొన్నాను. ఆరోజు ఏది నాకు పెంషన్ ఫించన్ మాటవలనైనా రూపాయలు (140) నెల్లూరు జిల్లాకోర్టునుండి ముడుతూ వచ్చింది. సుప్రీమ్‌కోర్టులో నేను తీసుకుంటున్న నా జీతం తాలూకు ఫించన్ కూడా రాబట్టవలెనని ప్రయత్నం చేశాను గాని, ఆ ప్రయత్నం ఫలించలేదు. నిజానికి సుప్రీమ్‌కోర్టు ఫించన్ పొందే అవకాశం ఏమాత్రమూ లేదని నాకు తెలుసు, నేను పదేళ్ళమాత్రమే ఈ కోర్టులో పనిచేశాను ఈ పదేళ్ళలోకూడా ఎప్పుడో అవసరమైనప్పుడు మాత్రమే కోర్టుకు హాజరైనాను. కన్నడం ఇంటర్‌ప్రిటర్‌గా వీకొంచమో ఎప్పుడో పనివుండేదిగాని, అక్కడే ఎక్కువ పని వుండేదికాదని చెప్పొచ్చు.

1829 జూలై నెలలో మైలాపూరులోని నాతోటను, ఇళ్ళను, సామానులను వేలం ద్వారానూ, ఇతరత్రానూ అమ్మివేశాను. ఆగస్టు 12 న సకుటుంబంగా మద్రాసు వదిలి నెల్లూరు బయలుదేరాను. మద్రాసులో

> ## వెన్నెలకంటి సుబ్బారావు జీవయాత్రా చరిత్ర
> — అనువాదం —
> ## డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు

నాకున్న ఋణాలన్నీ తీర్చివేశాను. నాప్రాపకులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, బంధువులు, అందరివద్దా సెలవు తీసు

—కొరవ 6 వ పేజీలో


జమ్మివారి లివర్‌క్యూర్



ప్రతినెల సంప్రతించు ప్రదేశములు

చీరాల : తే 13–2–76 ది ఉ. 8 గంటల నుండి మ. 12 గంటల వరకు
శ్రీ వెంకటేశ్వర లాడ్జి, మెయిన్‌రోడ్డు, గరల్సు హైస్కూలు ఎదుట.
గుంటూరు : తే 14–2–76 ది ఉ. 8 గంటల నుండి మ. 12 గంటల వరకు
M/s. ది మెడికల్ స్టోర్సు, లీలామహల్ టాకీస్ వద్ద, కొత్తపేట.
తెనాలి : తే 15–2–76 ది ఉ. 8 గంటల నుండి 11 గంటలవరకు
శ్రీ కన్యకాపరమేశ్వరి సత్రం, బోస్ రోడ్డు
రాజమండ్రి : తే 16–2–76 ది ఉ. 8 గంటల నుండి సా. 2 గంటల వరకు
M/s, ఈశ్వరదాస్ అండ్ కో., ఇన్నీస్‌పేట.
నెల్లూరు : తే 4–2–76 ది ఉ. 9 గంటల నుండి మ. 12 గంటల వరకు
అజంత హోటల్, ట్రంకురోడ్డు.
తిరుపతి : తే 5–2–76 ది ఉ. 9 గంటల నుండి మ. 12 గంటల వరకు
సా. 3 గంటల నుండి 5 గంటల వరకు
హోటల్ భీమాస్ అనెక్స్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, తేరువీధి
చిత్తూరు : తే 10–2–76 ది ఉ. 9 గంటల నుండి 12 గంటల వరకు
యం. యస్. ఆర్. లాడ్జి, హైరోడ్డు.

ఏ పైరుకైనా సక్రమమైన పోషణకు–సమృద్ధియైన పంటలకు
సుఫల 15:15:15 + యూరియా



మార్కెటింగ్ విభాగము
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
(కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
ఆంధ్రప్రదేశ్ రీజనల్ ఆఫీస్
5-10-173 ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్-500 004
సుఫల

Kiron-FCI-1



దివ్యస్మృతి

పూజనీయుడైన మా తండ్రి

గునుపాటి రమణారెడ్డి

దివికేగి ఫిబ్రవరి 3 తేదికి
మూడేండ్లు గడుస్తాయి.

తృతీయ వర్థంతి

సందర్భంలో వారి పవిత్రాత్మకు
స్మృత్యంజలి ఘటిస్తున్నాము.

ఇట్లు,
గునుపాటి ఆదిశేషారెడ్డి
గునుపాటి హరిశ్చంద్రారెడ్డి

మంజువారి మరోసృష్టి

మంజు-వికు

స్వచ్ఛమైన నేతి మిఠాయిలు,
మా ప్రత్యేకత – నెల్లూరు.

రైతులకు శుభవార్త!

శ్రీ రామకృష్ణ ఫర్టిలైజర్సు

డీలర్లు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్
కార్పొరేషన్ లిమిటెడ్
ట్రంకురోడ్డు - కోవూరు
తే 5.2.76 ది ఉదయం 7.30 గంటలకు
ప్రారంభించుచున్నాము.

రైతాంగము ఆదరించి అధిక లాభాలు పొందండి!

ప్రొప్రయిటర్ : కొండా యానాదిరెడ్డి

నెల్లూరు నలుచెరగుల్లో

విమర్శకుడు

పట్టభద్రుల స్థానం

ఇంకా ఎన్నూమరేషన్‌దశలోనేవుంది. అయినా ఎలక్షన్ వంటివుడు, పెద్ద రాజకీయవాది అయిన శ్రీ ఆనం సంజీవరెడ్డి అభ్యర్థిత్వం ప్రకటించుకోవడంతో దానికి ఆదినుండి ప్రాధాన్యం వచ్చింది.

ఈ ఎన్నికకు సంబంధించి ఒకవిశేషం —ఇటీవల నెల్లూరులో శ్రీ సంజీవరెడ్డికి కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి తన సహాయ సహకారాలకు పూర్తి హామీ యిచ్చిపోయారు.

డీసిసిబి వి. ఆర్. కాలేజి సెక్రటరు శ్రీ ఎం. పట్టాభిరామరెడ్డి అభ్యర్థిత్వం విషయం ఏమికాబోతు-దో వేచిచూడాలి! పట్టభద్రుల స్థానానికి చిత్తూరుజిల్లానుండి అభ్యర్థి వున్నట్లులేదు. జనసంఘం అభ్యర్థి వుంటాడు; ఎవరో యింకా నిర్ణయం జరిగినట్లులేదు.

గూడూరు మానభంగం— కాదుకాదు, రాక్షసరతి!

గూడూరు మైకాకేసు, రాక్షసరతిలగా ప్రసిద్ధి చెందేట్లుంది! 23 తేది రాత్రి తూర్పువీధిలో కోమాల అనసూయ అనే పాతికేళ్ళ కాపు వనితను కరేటి రఘునాథరెడ్డి (25), వేనూరు కృష్ణారెడ్డి (30) హీనాతి హీనంగా నిరాతి నిచంగా ప్రతి బాసుప్పారకంగా చెరిచారు.

ఇంట్లో ఆమె ఒక్కతే వుందట. వ్యక్కింటివాళ్ళు సినిమాకు వెళ్ళినారట. మల్లి రామచంద్రయ్య అనే వృద్ధ కలస్తుడు

—కొరవ 5 పేజిలో



పిల్లలు ఆరోగ్యంగా వుండాలంటే పుష్టికరమైన ఆహారాన్నివ్వాలి. అట్లాగే పైరు మొక్కలకు నత్రజని, భాస్వరం, పొటాష్‌లతో కూడిన పోషక పదార్థాలు అందచేయాలి. అప్పుడే వంటదిగుబడులు బాగుంటాయి, రాబడి ఎక్కువౌతుందికూడా.

ప్రస్తుతం ఎరువుల ధరలు పెరిగిపోయిన మాట వాస్తవమే. అందుచేత ఖర్చులు తగ్గించుకోడానికి పైర్లకు యూరియా మాత్రమేవేస్తే సరిపోదాఅని మీలో కొందరు అనుకోవచ్చు. కాని యూరియా మాత్రమే వేస్తే...పైరు మొక్కలలో చీడలు, తెగుళ్ళ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అంతేకాదు పైరు నేల ఎద్దడిని తట్టుకునే శక్తిని కూడా కోల్పోతుంది. ఫలితం కూడా క్రమేణా తగ్గి వంటదిగుబడులు క్షీణించిపోతాయి.

భాస్వరం, పొటాష్‌లు వాడినపుడే మొక్కలు నత్రజనిని గ్రహించుకోగలుగుతాయి. ఈ మూడు పోషక పదార్థాలు వాడితే పైరు మొక్కలు బాగా ఎదిగి, అధికరాబడి, అధిక లాభాలు వస్తాయి. ఈ విషయాన్ని రుజువుచేసిన పరిశోధనా ఫలితాలను పరిశీలించండి.

వరిపంట

వేసిన పోషక పదార్థాలు	ఎకరాకు దిగుబడి (75 కిలోల బస్తాలు)	ఎకరాకయ్యే పొగుబడి ఖర్చు రూ.	నికరాది రాబడి రూ.
50 కిలోల నత్రజని	20	1080	1500
50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం	29	1255	2175
50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం + 25 కిలోల పొటాష్	32	1305	2400

పై వివరాలనుబట్టి చూస్తే నత్రజనితోపాటు వరి పైరుకు భాస్వరం పొటాష్‌లను కూడా వేయడంవల్ల అదనంగా అయ్యే ఖర్చు ఎకరాకు రూ. 225/-. అయితే దీనివల్లవచ్చే రాబడి ఒక్క నత్రజనిని మాత్రమేవేస్తే వచ్చిన రాబడికన్నా రూ. 900/- ఎక్కువ. ఇదే విధంగా యితర పైర్లకు కూడా విజయ్ 17-17-17 వాడినట్లైయితే అధిక దిగుబడి అధిక లాభాలు పొందవచ్చు.

విజయ్ 17-17-17 లో నత్రజని, భాస్వరం, పొటాష్ పోషక పదార్థాలు సమపాళ్లలో వున్నాయి.

పొటాష్ ఎక్కువగావున్న భూములకు అనువైన ఎరువు విజయ్ 24-24-0.

విజయ్ కాంప్లెక్స్‌లతో బాటు పైరుమీద చల్లడానికి విజయ్ యూరియా చాలా అనువైనది.

విజయ్ ఎరువులనువాడండి — అధిక లాభాలను పొందండి.

VIJAY
MADRAS FERTILIZERS
MFL-1074

విజయ్ ఎరువులను గూర్చి విపులంగా తెలుసుకోవాలంటే యీక్రింది చిరునామాకు వ్రాయండి. తగిన సలహాలను, కరపత్రాలను ఉచితంగా మీకు అందచేస్తారు.
ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతినగర్ కాలని
హైదరాబాద్-500 028



ఎల్లాయపాళెం కేసులో 9 మందికి జీవితఖైదు!

సర్‌పంచ్ బాలకృష్ణారెడ్డిమీద ద్రోహసిపేశారు

మార్క్సిస్టుల దురాగతాలకు, దౌష్ట్యాలకు, దారుణహింసాకాండకు ప్రబల నిదర్శనంగా తిలానంతర్వీ కలవరపరచిన ఎల్లాయపాళెం ఘాతుకకృత్యాను పస్టు అడిషనల్ జిల్లాజడ్జి శ్రీ జె. నరసింహారావు విచారించి, తొమ్మిదిమంది ముద్దాయిలకు యావజ్జీవితఖైదు విధిస్తూ 30 వేది తీర్పు చెప్పారు మార్క్సిస్టు నాయకులైన గండవరపు బాలకృష్ణారెడ్డి, విడిముక్కల ప్రభాకరరావులను నిర్దోషులుగా తీర్పుయిచ్చారు.

శిక్ష విధించబడిన ముద్దాయిలు: కాకి పిచ్చయ్య, వడ్డవూడి రామవులు, వెట్టి రామవులు, కడియంపాటి వెంకయ్య, షేక్ ఇమాంసాహెబు, జడ్డా మస్తాను, వడ్డవూడి పెదసింగయ్య, వడ్డవూడి పెంచలయ్య, షేక్ దాదాసాహెబు.

ఎల్లాయపాళెం సర్పంచ్‌గా 1970 లో గండవరపు బాలకృష్ణారెడ్డి (ఎం. ఎ. వట్టభద్రుడు) ఎన్నికైనప్పట్నుంచీ కూలీరేట్ల విషయంలో రైతులకు కూలీలకు మధ్య విభేదాలున్నాయి; మార్క్సిస్టులు రైతు కూలీలను వశపరచుకొని, రెచ్చగొట్టి, నమ్మించి చేయిస్తుండినారని; పొరుగూరు కూలీలను రానీ కుండా చేయిస్తుండినారని; పోలీసు బందోబస్తుతో సేద్యవు పనుల జరగాల్సిన స్థితి ఏర్పడిందని ప్రాసిక్యూషన్ కథనం.

పోయిన ఆగస్టు 9 వేది 10 గంటలప్పుడు గునుపాటి సుబ్బారెడ్డి (రమణారెడ్డి కుమారుడు) పొలంలో కూలీలు కలపుతిస్తుంటే, ముద్దాయిలు కాకిపిచ్చయ్య, జడ్డా మస్తాను, వడ్డవూడి పెదసింగయ్య అనే మార్క్సిస్టులు వచ్చి వాళ్ళను తరిమేశారని; ఆ మగ్గురూ తిరిగి వెళ్తుంటే, గునుపాటి సుబ్బారెడ్డి ఎదురై ఇదేమన్యాయమని అడిగాడని; అనతల పొలంలోవున్న గునుపాటి రమణారెడ్డి, ఆతని తమ్ముడు సుబ్బారెడ్డికూడా అడిగినారని; వాదులాడినారని; ఇంతలో ముగ్గురు ముద్దాయిలూ హరిజనవాడవైపుకు వెళ్ళి మరికొంతమందిని తూలకేసి పిల్చారని; మొత్తం 40 మందిదాకా కర్రల్తో, గొడ్డళ్ళతో దొమ్మిగా వచ్చి అమగ్గురు రైతులను చావగొట్టారని; ఈ దౌర్జన్యాన్ని గండవరపు బాలకృష్ణారెడ్డి, విడిముక్కల ప్రభాకరరావు ప్రోత్సహించారని; మతుడు గునుపాటి రమణారెడ్డి 11 వేది నెల్లూరు ఆస్పత్రిలో చనిపోయాడని ప్రాసిక్యూషన్ కేసు

ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పి. పి శ్రీ సి. సంజీవరావు, శ్రీ పి వెంకట రత్నం, శ్రీ వి. వి. రమణారెడ్డి; ముద్దాయిల పక్షంగా శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు (గుంటూరు), శ్రీ సి. వి. సుబ్బారామయ్య, శ్రీ ఎస్. ఎల్. వి. రమణారెడ్డి వాదించారు.

తీర్పు చెప్పేటప్పుడు కోర్టు కిటకిటలాడింది; మార్క్సిస్టుల నినాదాల్తో ప్రతిధ్వనించింది. ——

హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ కొరవ)

లితాలను ఇవ్వకపోవడానికి ప్రభుత్వోద్యోగులు కారణం అన్నాడు. ఈనాటి ఇందిరాగాంధీ విజయసాధన ఉత్సవాలు, రిపబ్లిక్ దినోత్సవాలు ప్రభుత్వపరంగానే జరిగాయి. ఉద్యోగి ఎంత ప్రజాహితుడయినా ప్రజలను సమీకరించడంలో కృతార్థుడుకాలేడుకదా! మరి యీ ఉత్సవాలలో ఉద్యోగుల ప్రమేయం హెచ్చు కావడమే, నిస్సందేహంగా యీఉత్సవాలు జరగడానికి కారణంగా ఊహించుకోవచ్చు.

పుస్తకం ఎంత మందిదయినా పాఠ్య పుస్తకంగా నిర్ణయిస్తే దానివల్ల విముఖత కలగుతుందన్నాడు ఒక పుస్తకాల పురుగు. అట్లా 20 మాత్రాల పథకం ఎత్ర ప్రయోజనకారి అయినా అధికారుల చేతిలోపడితే పోలీసురాజ్యమూదిర్చే అవుతుంది. మన ప్రభుత్వోద్యోగులలో ప్రజల సాన్నిహిత్యానికి కావల్సిన లక్షణాలు మృగ్యం.

——

(4వపేజి కొరవ)

10 గంటలప్పుడువచ్చి పక్కింటిలో తనని బందువులనుగూర్చి అవసూయను అడిగినాడట. వాళ్ళు రెండో ఆటకు వెళ్ళారు; వాళ్ళు వచ్చేదాకా తనకు తోడుగా వుండమని ఆమె అతన్ని కోరిందట.

రాత్రి 12-30 ప్రాంతాల్లో రఘునాథ రెడ్డి, కృష్ణారెడ్డి ఇంట్లో దూరి, రామచంద్రయ్యను తన్ని బయటికి తరిమేశారట. అనసూయ చీర దింపిపారేసి, చేతులు కట్టేసి, నోట్లో గుడ్డదుర్గి, ఒకరి తర్వాత ఒకరు తమ వశంచేసుకొన్నారట. ఆ అమ్మాయి పాపం, స్పృహతప్పి పడిపోయిందట.

తర్వాత పొరుగింటివారితోకలిసి పోలీసుకు రిపోర్టుచేసింది పోలీసు హుషారుగా వ్యవహరించినట్టుంది. మర్నాటి ఉదయానికంతా ఆ యిద్దర్ని అరెస్టు చేసింది. రఘునాథరెడ్డిది తూర్పుగోదావరి; కృష్ణారెడ్డిది ఇనకర్లపల్లి అట.

అనసూయ నెల్లూరు-కొత్తపాళెం వాసి అట. పన్నెండేళ్ళ క్రితం, పెద్దయిన కొత్తల్లోనే భర్తకు విడాకులిచ్చి, గూడూరులో వుంటూందట. సిగలేని అదదంపే ఎంత చులకనో చూడండి!

శిస్తులు చెల్లించండి!

1385 ఫసలీ శిస్తువసూళ్ళు ఫిబ్రవరి 15 వ మొదలవుతాయని; నెల్లూరుతాలూకా రైతులదరూ మార్చి 31 లోగా శిస్తు కాటీలు, లోన్లు, బేబాకీన్యాయం చెల్లించి సహకరించాలని; అలాగా కట్టినవారు ఆపద రాదవు వడ్డీ చెల్లించవల్సిన నెల్లూరు తాసిల్దారు శ్రీ పి. వెంకటసుబ్బయ్య విజ్ఞప్తి.

ఇంకో అభ్యర్థి

ఉపాధ్యాయ నియోజకవర్గానికి చందులూరు జి. వి. హెచ్ స్కూలు శ్రీ పి. కృష్ణారావు పోటీచేస్తారట. ఇప్పటికి ఏడెనిమిది మంది పెళ్ళికొడుకులు తయారైవున్నారు. ఇంతకూ ముఖ్యమంత్రి తలలో ఏముందో!

ధాన్యం ధరలు

మార్కెట్‌లో కాస్త చలనం కనబడుతుంది; అయినా ధరలు పెరగలేదు, కొనడం మాత్రంకాలేదు ఈరోజు ధరలివి.

మొలగొలుకు	(పాతవి)	850-00
మొలగొలుకు	(కొత్తవి)	750-00
మషూరి, జి.ఇ.వి.		750-00

——

నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా– నెల్లూరుజిల్లా, ఆత్మకూరు తాలూకా, ముగమండి గ్రామ కావురస్తుడు చేజర్ల రోశయ్యగారిమీద అతని భార్యనైన నేను నెల్లూరు 1 వ అడిషనల్ డిస్ట్రిక్టు మున్సబుగారి కోర్టులో ఓ. ఎస్ నెం 840/75 రు గల తరణం దావా వేసివున్నాము. సదరు దావా పెండింగుగా వున్నది. శ్రీ చేజర్ల రోశయ్యగారి ఆస్తిమీద నాకు భరణం రావలసివున్నది. ప్రతివాది శ్రీ చేజర్ల రోశయ్యగారు పై దావా పరిష్కారము ఎగగొట్టవలెనని దురుద్దేశ్యముతో నామమాత్రముగా తన ఆస్తిని పరాధీనముచేయుచున్నట్లు తెలియుచున్నది. ఆస్తి పరాధీనము చేయుటకు శ్రీ రోశయ్యగారికి ఎలాటి హక్కులేదు. కావున చేజర్ల రోశయ్యగారి ఆస్తిని ఎవరైనా కొన్నను, పరాధీనము చేయించుకున్నను నేను తీసుకొనే చర్యలకు బాధ్యులగుదురు.

ఇట్లు,
చేజర్ల కావమ్మ

ఫ్యాక్టరీ అమ్మకము

నెల్లూరు తడికెలబజారులో వున్న టీలు తయారుచేయు ఫ్యాక్టరీని అమ్మబడుగాని (లేక) లీజునకు యిచ్చుటకుగాని సిద్ధముగాయున్నది

వివరములకు

జనతా బుక్ స్టాల్

ఆత్మకూరు బస్టాండు - నెల్లూరు-2.

S. S. L. C. రిజిష్టరు పోయింది

తే 24-1-1976 ది ఎంప్లాయిమెంట్ ఆఫీసుకు పోయి వచ్చుచుండగా వాఎస్. ఎస్ ఎల్ సి రిజిష్టరు ITI సర్టిఫికేట్లు పోయాయి. దొరికినవారు నాకుయిచ్చి పుణ్యము కట్టుకోండి! వేదవాడిని.

బి. మధుసూదన్
C/o బి. నాగరాజు
30-119, వెంకటేశ్వరపురం
పెన్న బ్రిడ్జివద్ద – నెల్లూరు.

కోవూరు పంచాయతీసమితి కార్యాలయము

పార్టు టెండరు నోటీసు

నెం. 1/76 తే 23—1—76 ది

సీలుచేసిన టెండర్లు ఓమ్‌సమ్ కాంట్రాక్టుపద్ధతిపై బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరు, పంచాయతీసమితి, కోవూరు, నెల్లూరుజిల్లా వారిచే యీ క్రింద ఉదహరింపబడిన పనికి నెల్లూరు జిల్లా పరిషత్ రిజిష్టరు కాంట్రాక్టరుల నుండి తే 6—2—76 ది మధ్యాహ్నము 3 గంటలవరకు వారి కార్యాలయమున తీసికొనబడును. టెండరు అదేరోజున సాయంకాలం 4 గంటలకు బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరువారిచేగాని లేక వారిఅధికారముపొందినవారిచేగాని తెరువబడును

నెం	పనిపేరు	టెండరు షెడ్యూలు ఖరీదు మరియు అమ్మకమువన్ను	ప్రథమ ధరావత్తు సొమ్ము	పని పూర్తి చేయవలసిన కాలము
1)	కోవూరు పంచాయతిసమితిలోని గండవరం ఎలిమెంటరీ పాఠశాల భవనమువకు రిపేరులు–	రూ 5–00 రూ 0–15	రూ 175	2 నెలలు

టెండరు షెడ్యూలుకొరకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారికి తే 6–2–76 ది సాయంకాలం 5 గంటలలోగా చేరునట్లు దరఖాస్తులు పంపవలెను. ధరఖాస్తులలో టెండరుషెడ్యూలు ఖరీదు మొదలకాలములో ఉదహరించిన విధముగా కోవూరు పంచాయతీ సాధారణనిధుల ఖాతాకు జమకట్టిన దలారాను జతచేసి పంపవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసుయివ్వబడదు.

పైన ఉదహరించినప్రకారము ధరావత్తు సొమ్ము కోవూరు పంచాయితీ సమితి సాధారణనిధుల ఖాతాకు జమకట్టబడిన దలారా టెండరుతో జతపరచవలెను. అట్లు ప్రథమ ధరావత్తుసొమ్ము చెల్లించని దలారాలు జతపరచబడని టెండర్లు పరిగణింపబడవు. టెండరు షెడ్యూలు తే 1–2–1976 ది నుండి పై పనికి పై కార్యాలయమునుండి ఆఫీసు పనిచేయువేళలలో పొందవచ్చును; పోస్టుద్వారా టెండరు షెడ్యూలులు పంపబడవు. ఏ టెండరునైనను లేక అన్ని టెండరులనైనను ఏకారణము తెలుపకయే తిరస్కరించుటకు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరుగారికి పూర్తి అధికారము కలిగియుండును.

జి. రామపిచ్చిరెడ్డి
సమితి వికాసాధికారి – కోవూరు.



నంద్యాల ప్రి. డి. ము కోర్టులో
ఓ. ఎస్. 81/71 ఇ. పి. 402/75
బొగ్గరపు బాలయ్య -డి. హో.
నగిరి ఉమామహేశ్వరుడు, వగయిరాలు-
-జె. డి. ఆ.

వేలం నోటీసు —

ఈ నెంబరు ప్రతివాదుల తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులను పై కోర్టువారి యెదుట తే 3-3-1976 దిన పుదయం 11 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును. సదరు వేలం రోజు నవాలుదార్లు హాజరై నవాలు పాడవచ్చు నని యీ నోటీసుమూలకముగా తెలుపడ మైనది. —షెడ్యూలు—

కర్నూలు డి॥ నంద్యాల సబ్ డి॥ లో చేరిన, గుంతనాల గ్రామంలో ప్రతివాదుల తాలూకు బాయింటు కుటుంబపు ఆస్తుల వివరం—

1) సర్వేనెం 129 పూర్తి యు 2-79 సెంట్లు చెన్నప్పచేను. 2) సర్వేనెం 237 పూర్తి యు 5-97 సెంట్లు గవరమ్మచేను 3) సర్వేనెం 240 పూర్తి యు 3-16 టు కమ్మరికుంటచేను. 4) సర్వేనెం 250/2 పూర్తి యు 1-07 టు బంగంవాండ్ల ఎర్ర చేను. 5) సర్వేనెం 284 పైకి యు 1-35 సెంట్లు గుంతమడిచేను. 6) సర్వేనెం 211 పైకి యు 2-78 సెంట్లు గుంతమడిచేను.

5, 6 అయిటముల చెక్కుబందీ [తూ] నగిరి చిన్ననాగులమ్మ చేను, [ప] గాలి వెంకటసుబ్బారెడ్డి వగైరాల భూములు, [ఉ] వరదా పెద్దహుసేన్ చేను, [ద] కాటంరెడ్డి లింగారెడ్డి వగైరాల భూములు.

వాది మతింపు	అమీనా మతింపు
1వ ఐటం రు 300,	1వ ఐటం రు 500
2వ ఐటం రు 500,	2వ ఐటం రు 800
3వ ఐటం రు 300	3వ ఐటం రు 500
4వ ఐటం రు 100	4వ ఐటం రు 200
5వ ఐటం రు 300	5వ ఐటం రు 500
6వ ఐటం రు 300	6వ ఐటం రు 500

షరా:- ఈ ఆస్తులను ప్రతివాదులు నగిరి గవురమ్మపేర 19-10-68 తేదిన రూ 15,000 లకు వ్రాయించిన ఆయకం నామకార్థం.

—దేశాయి శ్యామరావు,
వాదిపరం అడ్వకేటు.

నర్సారావుపేట ప్రి. త్రి. ము. కోర్టులో
ఓ. ఎస్. నెం 319/1976
అట్లూరి వెంకాయమ్మ -వాది.
వంగా సుబ్బారెడ్డి సన్ ఆఫ్ నాగిరెడ్డి.
-ప్రతివాది

ఈ నెంబరున వాది ప్రతివాది పైన ప్రొనోటుమీద్ది రూ 4772-88 పైసలకు దావాచేయగా ప్రతివాదికి సమను మొత్తు నందున పేపరు పబ్లికేషను నిమిత్తము తే 9-2-1976 టికి వాయిదా వేసినారు. గనుక ఆరోజు 11 గంటలకు ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల వ రో క్ష మందు తీర్మానించబడును

—కె. సూర్యనారాయణరెడ్డి,
వాదితరపు అడ్వొకేటు

తెనాలి డి॥ ము॥ కోర్టులో
ఓ. ఎస్. నెం. 504/75
వక్కలగడ్డ బాలకోటేశ్వరరావు -వాది.
బొలాది సుబ్బారావు -ప్రతివాది.
ప్రతివాదికి తెలియచేయునది—

వాది మీ మీద ప్రొంసరినోటును బట్టి రూ 842-06 లకు దావాచేసియున్నాడు. మీకు 2 పర్యాయములు నోటీసులు జేయుం చినను మీరు తీసుకొననందున సబ్ సర్వీస్ ఆఫ్ పబ్లికేషన్ ద్వారా జేయుంచమని తే 27-2-1976 టికి వాయిదా వేసినారు గాన వాయిదారోజు ఉదయం 10-30 గంటలకు హాజరుకానియెడల మిమ్ములను ఎక్స్‌పార్టిచేసి వాదికి డిక్రి ఇచ్చెదరు.

—ఎ. రామసుబ్బారావు,
వాదిపరం అడ్వకేటు.

వేమన జయంతి

(3 పేజి కొరవ)

పుసుకొన్నాను' – అని బ్రౌను దొర 1866 లో స్వీయకథలో వ్రాసుకొన్నారు.

ఐతే 1859 లో 'ప్రథమ కావ్యపాఠ ముల' అన్నపేరతో వాల్టర్ బాయిడ్, ఎన్. సి శేషాచార్యులు కలిసి కరాలపాటి రంగయ్య, ఎస్. రామానుజయ్యగార్ల సహాయంతో ప్రచురించిన పాఠ్యగ్రంథంలో వేమన పద్యాలూ సుమతీశతకం పద్యాలూ ఉన్నాయి. ఈ ముప్పయ్యేళ్ళలో బ్రౌను దొరగారి వేమన పద్యాలు ఎన్ని ముద్రలు పొందిందోగాని 1842 లో 'వర్తమాన తరంగిణి'లో ఈ పుస్తకాల అమ్మకం ప్రకటనలు కనబడ్డాయి.

1859లోనే విశాఖపట్నంలోని లండన్ మిషన్ ప్రెస్సువారు 'వేమన శతకములు రెండున్ను' అనేపేరుతో 201 పద్యాల గ్రంథం ప్రచురించారు.

1901 లో సి. రాజరత్నంనాయుడు గారు వేమన పద్యాలను 'వేమన నీతి వేదాంత రత్నావళి'అనే పేరిట ఆంగ్లాను వాదంచేసి ప్రచురించారు. ఆంధ్రేతరులైన టి. పార్థసారథి అయ్యరు 1897లో, దివాన్ శంకర విశ్వనాథ్ 1898 లో వేమన పద్య సంకలనాలు ప్రచురించారు.

1892 లో తమిళలు నూరు తెలుగు పద్యాలను యథామాతృకంగా తమిళిపిలో, సీతారామప్రసాద్ తమిళ వ్యాఖ్యానంతో ప్రచురించారు. ఇది 1904 లో పునర్ముద్రణ పొందింది. అంతకుముందు 1903లో మరొక పుస్తకం అచ్చుఅయింది.

—ఇట్లా అనేకానేక అనువాదాలు, ప్రచురణలనుగూర్చి ఆరుద్ర వివరించారు. వేమనను మహాకవిగా గుర్తించడం 1894 లోనే జరిగిందని; పమ్మి త్యాగరాయ సెట్టి వేమన పద్యాలను ప్రచురిస్తూ 'వేమన అను మహాకవిచే నీతిభక్తిరహస్య శాస్త్ర సంబంధములనునరించి'-అని ముఖ పత్రంలో పేర్కొన్నాడని; 1892 నాటి కన్యాశుల్కం తొలి కూర్పులో గురజాడ వారు తెలుగు దేశంలో వేమనపట్ల ఎంత భక్తి వుందో వివరం చేశారని; రెండవ కూర్పులో ఐదుసార్లు వేమన ప్రసక్తి తెచ్చారని ఆరుద్ర అన్నారు.

ఆధునిక విమర్శనా రీతుల్లో వేమనను మహాకవిగా చూడ్డం మొదలు కావడానికి ముందు ఆయన యోగిగానే ప్రసిద్ధుడు.

వేమనను బ్రౌను దొర 'హిందూ సెటైరిస్టు'గా, 'మోరల్‌ఫిలాసఫర్'గా, 'ఎపిగ్రామటిస్టు'గా పేర్కొన్నారు. సెటైరిస్టు అనేపదానికి బ్రౌన్యంలోని అర్థం 'హాస్యకావ్యములు చెప్పేవాడు; దూషించే కవి' 'ఎపిగ్రామటిస్ట్' అంటే 'చాటు పద్యములు చెప్పేకవి' అని అర్థం వ్రాసి, 'వేమన చాటుపద్యములు చెప్పేవాడు'అని వివరించారు. వేమనను సగర్వంగా 'మై ఆథర్' 'నా కవి' అని స్వీకరించుకొన్నవారు బ్రౌనదొర. ఆయన కృషి వల్లనే ఈనాడు ప్రాచ్యలిఖిత గ్రంథాలయంలో 54 సంపుటందాకా వేమన పద్యాలున్నాయి- అన్నారు ఆరుద్ర.

తర్వాత కొన్ని పాఠభేదాలను చూపుతూ-బ్రౌను అచ్చువేసిన ప్రతిలో-

అల్పుడెపుడుబల్కు నాడంబరముగాను
సజ్జనుండుబల్కు చల్లగాను
కంచుమ్రోగినట్లు కనకంబుమ్రోగునా..

అనే పద్యానికి బ్రౌను సేకరించిన సంపుటాల్లో

అల్పనరుడుబల్కు నాడంబరముగాను
సజ్జనుండుపల్కు చల్లగాను
కాకికూసినట్లు కోకిలకూయునా...

అనివుంది. అట్లాగే 'వదుగురాడుమాట పాడియై ధరజెల్లు' అనే పద్యం లో మూడవపాదం 'ఊరకుండువాని నూరెల్ల నోపదు' అని ప్రచారమైనా, 'ఊరకాడు వాని కూరెల్లనోపదు' అన్నది అసలు పాఠం.

—ఇట్లా మరికొన్ని పాఠభేదాలను చూపుతూ చూపుతూ, అకారాది సూచిక కూడా లేకుండా ఆం ప్ర. సాహిత్య అకాడమీ వారు తన పద్యసంకలనాన్ని ప్రచురించారని తెలిస్తే బ్రౌనదొర 'ఇప్పుడు తన సమాధిలో కదిలి అరాటం చెందుతార'ని ఒక చురకవేశారు ఆరుద్ర! అకాడమీవారి ప్రచురణలో 'కనక మృగము భువిని..' అనే పద్యంలో 'పురముతప్పి పోషబుద్ధులు నిలువవు' అంవేశారు; 'పోషబుద్ధులు' అంటే ఏమిటో!- ఇటూ, 'బ్రౌనుదొరగారు తన సంకలనంలో చేర్చనివాటిని ఉన్న క్రమంలో ప్రకటించడం సాహిత్య సంస్థల కనీస ధర్మం' అనిరాస్త ఘాటుగా పొడిచారు.

వెంటనే, సభలోవున్న డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు-మీరు సేకరించియిస్తారా చెప్పండి; ప్రచురిస్తాం అన్నారు ఆరుద్ర 'ఓ' అన్నారు ఈ వేమన జయంతుల్లో ఏటేటా ఈ సూచన జరుగుతూనేవుంది. 1971 లో వేమన జయంతిని అధ్యక్షించిన ఆరుద్ర ఇదే సూచనచేశారు. 1972 లో అధ్యక్షించిన దాశరథీ ఇదే సలహాఇచ్చారు. ఆ సూచన నేటికి ఫలింపుకు వచ్చింది; అదీ వర్ధమాన సమాజ వేదికమీదనే జరిగింది!

వేమన పద్యాలను మార్చివేసి ప్రచురించడం ఘోరం-అన్నారు ఆరుద్ర.

"పిండములను జేసి పితరులదలపోసి
కాకులకును పెట్టు గాడ్దెలార
పియ్యితినెడి కాకి పితరుడెట్లాగయా...

అనినపాఠానికి ఎక్కేట్టుతిట్టే,దీన్ని రెంటాల వారు 'విష్ఠమెనవుకాకి.' అని మార్చేశారు. రెంటాలవారిదగ్గర నిఘంటువులుండవచ్చు. విష్ఠ అంటే మలము అనే అర్థం వేమన ఉద్దేశించిన గాడిదెలకు తెలుసో తెలియదో అని తెలుగుమాటనే వాడారు.

తిక్కన భాషలో విప్లవం తెచ్చాడు; వేమన భావంలో విప్లవం తెచ్చాడు ఈ రెండు విప్లవాలూ కలిపినవారు గురజాడ 'వెట్టిగొలువరాదు, విభుడెంత ఘనుడైన..' అని చెప్పిన తొలి మార్క్సిస్టు వేమన- అన్నారు ఆరుద్ర.

సభను 'జవహార్ భారతీ'యుడు శ్రీ ఎస్ వి. భుజంగరాయశర్మ అధ్యక్షించి, వేమన గూర్చి పరిచయ మాత్రంగా ప్రసంగించారు. ఈ జాతికి హేతువాదబద్ధాన్ని ప్రసాదించిన మొట్ట మొదటి మనీషి వేమన. సమాజంలోని దురాచారాల, మూఢవిశ్వాసాల, దంభాచారాల రాక్షసి పొదలు విపరీతంగా పెరిగి పోయిన సమయంలో, వాటిని తన హేతువాద ఖడ్గంతో నరికిపారేసినవాడు వేమన. సమాజాన్ని పట్టిపీడిస్తున్న ఎన్నోవ్యాధులకు ఆయన హేతువాదం ఒక దివ్యౌషధం.

"వేమన దృష్టి దేవునిమీదికంటే మానవుని మీద ఎక్కువగా ప్రసరించింది. ఆయన మనిషికోసం బాధపడ్డాడు, ఆలోచించాడు, కన్నీరుకార్చాడు ఆ తపన, ఆ ఆవేదన విమర్శరూపున, కటువైన మాటలమాటున కొంతవరకు మరుగుపడి పోయింది. అనాటి సమాజానికి వేమన బహుశా విసంగా తిట్టే మేశిగా, అర్థంకాని వ్యక్తిగా తోచివుంటాడేమో!

"ఆంధ్ర కవుల చరిత్ర రాసినవారికి వేమన కవిగా కనిపించలేదు. కందుకూరి వారికైనాడా కనిపించక పోవడం బాధ కల్గిస్తుంది. కానీ వేమన పద్యాలు చదివి ఈజాతి ప్రభావితమైతే, ఆయన సూక్తులు ఈజాతి రక్తనాళాల్లో కలసిపోతే, ఆయన మాటలు మన నానుడులుగా, లోకోక్తులుగా మిగిలిపోతే, ఆయన కవికాక ఏమౌతాడు? ఉప్పువారికెల్ల నొక్క కంచముపెట్టి - అనే పద్యంలో ఎంతబాధ వ్యక్తం చేశాడో చూడండి. ఇందులో రసభావం లేదంటే ఎట్లా? వేమనలో విపరీతమైన కోపం, బాధ కల్గినప్పుడు అవి హాస్యంగా పరిణమించాయి.

"వేమన అచ్చపుకవి. ఈ జాతిలోంచి, సామాజిక పరిస్థితులనుంచి పుట్టి, తన వాక్కుచేత జాతిని ప్రభావితం చేసిన కవి' అన్నారు భుజంగరాయశర్మ.

చిర్ల ఏనుగు పట్టయ్యగారి రెండు నూటపదార్ల సన్మానం ఆరుద్ర స్వీకరించారు. మొత్తమ్మీద ఇటీవల జరిగిన సాహిత్య సభలన్నిటికీ ఈ 'వేమనజయంతి' మకుటాయమానం; సారస్వతేయులకు నిజమైన విందుభోజనం!

స్వీయచరిత్ర

(3 వ పేజీకొరవ)

కున్నాను అయితే మద్రాసు వదిలి వచ్చే టప్పుడు నాదగ్గర ప్రయాణపు ఖర్చులకు కూడా డబ్బులేదని చెప్పడం సత్యదూరం కాదు.

అగస్టు 17 తేది మేమంతా క్షేమంగా నెల్లూరు చేరాము. 1830 మార్చి 12 తేది వరకు నెల్లూరులోనే వుండిపోయి, బంధువులను చూసిరావాలని కొనిజేటుకు బయలు దేరాము. అటు తరవాత సెప్టెంబరులో నెల్లూరుకు తిరిగివచ్చాము. అక్టోబరులో నా జ్ఞాతి సోదరుడు భద్రయ్య ఒక్కగానొక్క కూతురి పెండ్లి జరిపించాను నెల్లూరు కరణం వంకాయలపాటి గురుమూర్తి పెద్ద కుమారుడు మూర్తిరాజుకు మాపిల్లనిచ్చి పెళ్ళి జరిపించాము. 1830 నవంబరులో నా జ్ఞాతిసోదరుడు వెంకటకృష్ణయ్య మా ఇంట్లోనుంచి తన కుటుంబంతో వేరుపడి పోయినాడు. ఇదేవిధంగా నాతోబుట్టువు, నాచిన్నతమ్ముడు చనిపోయిన లక్ష్మీనరసు భార్యకూడా మా ఇల్లువిడిచి వేరే వెళ్ళిపోయినారు. వెంకటకృష్ణయ్యకు హక్కు ఏమీ లేకపోయినా నెనరుతో రు 400 లు విలువ చేసే ఇల్లు, ఇత్తడి పాత్రలు, ఇంకా కావలసిన కర్ర సామాను ఇచ్చాను. ఇంతే కాకుండా అనంతసాగరానికి చెందిన 6¼ కుచెళ్ళమెట్ట భూమికూడా, స్వకుటుంబ పోషణార్థం అతడికి సంక్రమింపచేశాను. దీనివల్ల అతడికి సాలుకు నూరు రూపాయలు వస్తాయి అయితే దురదృష్టంకొద్దీ 1831 ఫిబ్రవరి 16 తేది, అంటే విక్రుతి నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ చవితి, రాత్రి 9 గంటలకు అతడు అసువులు బాశాడు. అతడికీ నాకూ, నా చిన్నతమ్ముడు లక్ష్మీనరసు వితంతువుకూ నాకూ మధ్య రాతకోతల దస్తావేజులు జరిగినవి.

నెల్లూరులో మాయింటి ముందటిభాగం పాతదై కూలిపోయేట్టువుండగా వెంటనే దాన్ని తీసివేయించి, వరండాలతో మంచి కప్పుతో మరామత్తులు చేయించటం మంచిదని తోచింది. ఈ కొత్త కట్టుబడికి ఇచ్చు మించుగా నాకు వెయ్యి రూపాయలదాకా ఖర్చయింది.

1830 డిసెంబరునెలలో నా మూడో భార్య కనకకు నెల్లూరులో వుండగానే గర్భలక్షణాలు పొడకట్టాయి. చిరకాలం నుంచి ఎదురుచూస్తున్న ఈ శుభవార్తకు స్నేహితులు, బంధువులు ఎంతగానో ఆనందించారు.

1831 మే 28 వ తేది నేను, నా భార్య, పెంపుడుబిడ్డ ధర్మసంవర్థని, నెల్లూరు నుంచి కొనిజేటు బయలుదేరాము. తన తల్లి దండ్రులు, అక్కాచెల్లెళ్ళ మధ్య వారి దగ్గర పురుడుపోసుకోవాలని కనక కోరిక.

1831 జూలై 10 వ తేది, ఖరనామ సంవత్సర ఆషాఢ శుద్ధ పాడ్యమి, ఆదివారం రాత్రి 9 గంటల 5 నిముషాలకు నా భార్య కనక నాకు ఔరసుణ్ణి, నా ఆస్తికి అధికారిని, నా కుమారుణ్ణి సుఖంగా ప్రసవించింది. పురిటికి సంబంధించిన శుభాలన్నీ జరిపించాము నా స్నేహితులందరికీ ఈ సంతోషకరమైన వార్త లేఖల ద్వారా తెలియపరచడం జరిగింది. మద్రాసు, నెల్లూరు, గుంటూరు, శ్రీకాకుళాలలో, ఇంకా ఇతర చోట్ల చక్కెర పంచిపెట్టడం జరిగింది. కాని ప్రసవించిన పదోరోజున నిర్భాగ్యురాలైననాభార్యకనకజబ్బుచేసింది.

1831 జూలై 20 వ తేదిన, పైన పేర్కొన్న అదే సంవత్సరం అదే మాసం, శుద్ధ ఏకాదశి బుధవారం సాయంకాలం 6¼ గంటలకు, ఇద్దరు పిల్లలను నాకు విడిచి, నన్ను పుట్టెడు దుఃఖం పాలుచేసి కన్నుమూసింది.

నా స్నేహితులు నాకు మగ సంతానం కలగటానికి ఎంతగా సంతోషించారో, ఈ క్రింద పొందుపరచిన నా మిత్రుడి లేఖ ద్వారా తెలుసుకోవచ్చు మద్రాసునుంచి నాకు అప్పుడు, అమూల్య మిత్రుడు అయిన దొక్కప్పచెట్టియార్‌నుంచి నాకు ఈ జాబు వచ్చింది.

మద్రాసు జూలై 18, 1831

ప్రియసోదరా (సుబ్బా)

అత్యంతాదరంతో దయతో నీవు వ్రాసిన జాబు, మన అమూల్యమిత్రుడు చిన్న నయ్య నాయక్ ద్వారా, చక్కెరతోసహా నాకు అందింది. ఇంతకన్న ఆనందకరమైన వార్త ఏముంటుంది నాకు! నా సోదరి సుఖంగా ప్రసవించిందని, కొడుకు పుట్టాడని, సుఖప్రసవం తరవాత తల్లీ పిల్లవాడూ క్షేమంగా ఉన్నారని తెలిసి ఎంతో సంతోషపడుతున్నాను మళ్ళీ నీనుండిలేఖ వస్తూవుంటుందని, తల్లీ పిల్లవాడు నీకు వినోదమాధుర్యం అందిస్తున్నారని ఆ జాబులో నేను వింటాననీ, నీ కొడుకు 'నాన్న' అని నిన్ను పిలిచినప్పుడంతా నీ హృదయం అనిర్వచనీయమైన తృప్తితో పొంగిపోతూవుంటుందనీ, నేనువచ్చి చూసినప్పుడు, అట్లా మీ అబ్బాయి నిన్ను 'నాన్న' అని పిలుస్తూ వుండాలని భావిస్తున్నాను.

నీకు మంచికుమారుణ్ణి అనుగ్రహించినందుకు భగవంతుని పరమకృపాకటాక్షానికి, అనంతమైన మేధాసంపదకు మనం కృతజ్ఞులమై వుందాము. ఈ పిల్లవాడు గొప్ప విద్యావంతుడవుతాడు. మేమంతా ఈ అబ్బాయిని 'అనేకభాషల్లో గొప్ప ట్రాన్స్‌లేటర్' అని ముద్దుగా పిలుచుకుంటాము నాకృతజ్ఞతలు, నాకుటుంబం అభినందనలు పరమయోగ్యురాలైన సౌభాగ్యవతి నా చెల్లెలుకు అందజేయాలని కోరుతున్నాను. నీ చెల్లెలు (నా శ్రీమతి) వలనే మాచెల్లెలుకూడా, ఇంకా ఇంకా నీకు సంతానాన్ని ఇవ్వాలని ఆశిస్తున్నాను.

నీ దొక్కప్పచెట్టి

ఈ జాబు ఇంకా వివిధ ప్రాంతాల నుండి ఇటువంటి అభినందనలేఖలు చేరక ముందే నిర్భాగ్యపుకనక కన్నుమూసింది. నేనన టికి మరిచిపోలేని ఆ విషాదఘడియల్లో ఎంతో గుండెనిబ్బరంతో స్పష్టమైన స్వరంతో ఇట్లాచెప్పింది నాకు.

"ఏమండీ, నేను మీతో పదిహేనేళ్ళు కాపరంచేశాను. బహుశా ఏనాడూ మీ మనసుకి ఏమీ అసంతృప్తి కలిగించకుండానే మసలుకున్నాననుకుంటాను. మీరు నన్ను ఎట్లాచూడాలో అట్లానే చూసుకున్నారు. నేను మిమ్మల్ని శాశ్వతంగా వదిలిపెట్టి వెళుతున్నాను. మీ పిల్లవాణ్ణి మీకు అప్పగించి దీంతో నా ఋణం మీకు తీర్చుకుంటున్నాను మాబిడ్డ(ధర్మసంవర్థని)ను మీకు అప్పగింత చేస్తున్నాను. ఈ పిల్లను మీరు పెళ్ళిచేస్తారు. దిక్కులేని నా తల్లిదండ్రులను కనిపెట్టి వుండండి. మీకు ఇంకా నేను చెప్పాల్సింది ఏమీలేదు"

ఈ మాటలు మరణశయ్యమీదనుంచి చెప్పి నిర్భాగ్యురాలైన నా ఇల్లాలు కన్నుమూసింది. ఆమె ప్రాణం పోయేముందు నా కోరికపైన 'రామ' నామం మూడుసార్లు ఉచ్చరించింది. ఆమె కర్మాంతరాలన్నీ కొనిజేటులోనే జరిపాను. తల్లిలేని నా దురదృష్టపు కన్నకొడుకు ఆలనపాలనకు ఒకదాదిని కుదిర్చి, నా భార్య తల్లిదండ్రులకు, అక్కచెల్లెళ్ళకు పిల్లవాణ్ణి పెంచేభారం అప్పచెప్పాను.

నాకు పుత్రుడు, ఉత్తరాధికారి, ఔరసుడు జన్మించడంవల్ల, ఎ. చిన్న పిల్ల ధర్మసంవర్థినికి నా ఆస్తిపాస్తులపై తదనంతరహక్కు, స్థిరచరాస్తులతో సంబంధించినదేమీ లేకుండాపోయింది. ఎందుకంటే హిందూన్యాయశాస్త్రం అనుసరించి, మగపిల్లవాడి జననం తల్లిదండ్రులకే తమ ఆస్తి యథేచ్ఛగా అమ్ముకొనే స్వాతంత్ర్యము లేకుండాచేస్తుంది. ఆ ఆస్తియావత్తుపైనా తదనంతరకర్తృత్వంఆపిల్లవాడికేచెందుతుంది.

జిల్లావార్తలు

(2వ పేజీకొరవ)

పొదలకూరు సమితి అంకులపల్లిలో కూడా సమష్టి వ్యవసాయ క్షేత్రం ఏర్పడింది. 24 తేదిన్నే, మంత్రి వెంకటరెడ్డిగారే దాన్ని ప్రారంభించారు. జొన్నవువాగు క్రింద దాదాపు 108 ఎకరాల మెట్టను హరిజన గిరిజనులకు పంచిపెట్టి, అందులో ఈ పథకం అమలుచేస్తున్నారు. కలెక్టరు శ్రీ అర్జునరావు అధ్యక్షించారు. సమితి మాజీ రాజా శ్రీ కాకాణి రమణారెడ్డి ఆ గ్రామానికి కరెంటు, రోడ్డు కావాలని కోరారు.

వెంకటగిరి దారుణహత్య!

వెంకటగిరి తాలూకా రామాపురంలో 23 తేది పట్టపగలు మిట్ట మధ్యాహ్నం వల్లా గన్నయ్య (55) అనే యాదవుణ్ణి కసాయితనంగా కొట్టి చంపేశారు. మెడ నులిమేశా ; రాయితో తల చితగ్గొట్టేశారు; శవాన్ని పొదలో పారేశారు. సాయంకాలం ఇంటికి తిరిగివస్తున్న గొర్రెల కాపర్లు శవాన్నిచూచి ఊళ్ళో చెప్పారట.

అదే గ్రామానికి చెందిన కంచం చిన్నయ్య (42) అనే అనుంధరీయుణ్ణి పోలీసు అరోజున్నే అరెస్టు చేసింది. హతుడు గన్నయ్య ఈ చిన్నయ్యకు పాలికి మూడుమేకలు యిచ్చాడని; వాటికి పుట్టిన పిల్లల్లోసగం గన్నయ్యకు యివ్వాలనే షరతును చిన్నయ్య పాటించలేదని; అదేమని అడిగినందుకు స్పర్థలు పెరిగాయని; అవే హత్యకు దారితీశాయని వూళ్లో పుకారు.

గూడూరు డివై. ఎస్. పి. శ్రీ పి. సంజీవరాయుడు దర్యాప్తుజరిపిస్తున్నారు

ఉదయగిరి హత్య?

ఉదయగిరి తాలూకా కొండవారిపల్లెలో పిడుగు వెంకటరామయ్య అనే పేదరైతును 5 తేది హత్యచేశారట గరిమెనపెంట. కొండవారిపల్లె మధ్య మారణాయుధాలతో అతనిపై దాడిచేసి ఘోరంగా హత్యచేయడం జరిగిందని ఒకరు తెలియజేస్తున్నారు. ఈ హత్యలో పెద్ద భూస్వాముల హస్తం వుందనికూడా అరోపణ! నిజమేనా? పోలీసు దృష్టికి వచ్చిందా?

కావలి భూ. త. బ్యాంకుపై దర్యాప్తు!

మొన్న డిసెంబరులో అన్ని భూ. త. బ్యాంకుల అయుర్దాయం 3 నెలల నుంచి 6 నెలలకు పొడిగించడం జరిగినా, కావలి బ్యాంకు పాలకవర్గానికి మాత్రం 2 నెలలే పొడిగించారు. అందుకు కారణం బ్యాంకు పాలనమీద రిజిస్ట్రారుకు వెళ్ళిన ఆరోపణలట. పాలకవర్గంలోని ఇద్దరు సభ్యులు ఫిర్యాదు చేశారట. నిధుల దుర్వినియోగం, సిబ్బంది నియామకంలో అవకతవకలు, భూవసతి లేనివాళ్ని సభ్యులుగా చేర్చుకోవడం, బ్యాంకు టెలిఫోను సొంతానికి వాడుకోవడం—ఇట్లాంటివట ఆరోపణలు.

ఈ ఫిర్యాదులమీద విచారణ జరపడానికి కావలి కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారును నియమించారని తెలుస్తూంది.

జలదంకి ఆటలు-హైస్కూలు

కావలి జోన్‌స్థాయిలో జరగాల్సిన జిల్లా గ్రిగ్ మెమోరియల్ టోర్నమెంట్సు ఈ సంవత్సరం జలదంకి జి. ప. హైస్కూల్లో జరిగాయి—23 తేది నుంచి 25 దాకా. శ్రీ కలికి యానాదిరెడ్డి ఈ క్రీడోత్సవాలను ప్రారంభించారు.

జి. ప. 40 వేలు, గ్రామస్థులు 10 వేలు యిచ్చి కట్టించబోయే హైస్కూలుకు చేర్మన్ శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి పునాదిరాయి వేశారు. సభను శ్రీ కూనం వరసారెడ్డి అధ్యక్షించారు. పాఠశాల స్థాపనకు కృషిచేసిన స్వర్గీయ తిప్పారెడ్డి రమరెడ్డి పటాన్ని మేగోరె ఆవిష్కరించారు. తిప్పారెడ్డి యలమందారెడ్డి పటాన్ని యానాదిరెడ్డి ఆవిష్కరించారు.

ఇందిరాగాంధీ పేర జి. ప. పక్షాన ఈ సంవత్సరంనుంచి రెండు రోలింగు షీల్డులు ఏర్పాటుచేస్తారట. ఆటల్లో గెల్చిన స్కూలుకొకటి; 10 తరగతి పరీక్షలో ప్రథమంగావచ్చిన స్కూలుకు మరొకటి నట. డి. ఇ. ఓ. శ్రీ సి. ఎస్. వి. సుబ్బారెడ్డి, జి. ప. కార్యదర్శి శ్రీ కె. సూర్యనారాయణ వగైరాలు మాట్లాడారు.

25 తేది వివిధ క్రీడల్లో విజేతలకు కావలి డివై. ఎస్. పి. శ్రీ ఐ. పి రామయ్య బహుమతులిచ్చారు. యూత్ ఫోరం అధ్యక్షుడు శ్రీ పి. రంగయ్య ఉపన్యసించారు.

జలదంకివంటి చిన్న పాఠశాల ఇంత పెద్ద బాధ్యత వహించడం విశేషం. మరొక విశేషం - టీచర్ల పోటీల్లో బ్యాడ్మింటన్‌లో ఎప్పుడూ కావలి జి. ప. హైస్కూలుదే గెలుపుగా వుండేది. ఈసారి జలదంకి టీచర్లు తన్నుకపోయారు.

గూడూరు గ్రిగ్స్

ఆడపిల్లకాయలకు గ్రిగ్స్ మెమోరియల్ సెంట్రల్ జోనుగా ఈ సంవత్సరం గూడూరు జి. ప. బాలికల హైస్కూలు ఎన్నికైంది. 20 తేది డివై. ఎస్. పి. శ్రీ పి సంజీవరాయుడు ఆటపోటీలను ప్రారంభించారు. బాలికలు చూడముచ్చటగా గార్డాఫ్ ఆనర్ యిచ్చారు.

జిల్లాలోని 14 బాలికల పాఠశాలల నుండి, 20 బాలుర పాఠశాల నుండి, జూ. కా. లనుండి 250 విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అమ్మాయిల ఆటలు చూడ్డానికి జనం కిటకిటలాడారు. ప్రారంభోత్సవ సభను డాక్టరు సి. ఆర్. రెడ్డి అధ్యక్షించారు. డి. ఇ. ఓ. శ్రీ సి. ఎస్. వి. సుబ్బారెడ్డి ఉపన్యసించారు; కౌన్సిల్ చేర్మన్, ప్రధానోపాధ్యాయిని శ్రీమతి పి. ధనమణి స్వాగతించారు.

మూడురోజుల ఆటలపండుగలు గూడూరీయులకు కన్నుల పండుగలయ్యాయి!

పొదలకూరు సన్మానం

పదిహేడేళ్ళ ఉద్యోగ పర్యానంతరం విరామం (తాత్కాలికం?) పొందిన సమితి మాజీరాజు శ్రీ కాకాణి రమణారెడ్డిని పొదలకూరు ప్రాథమిక పాఠశాలలో సెంటరు ఉపాధ్యాయులందరూ కలసి 25 తేది ఘనంగా సన్మానించారు. బి. డి. ఓ. శ్రీ పట్టాభిరామయ్య అధ్యక్షించిన ఆసభలో టీచర్లు పద్యగద్యాలతో రమణారెడ్డిని ప్రశంసించారు. క్రెడిట్ సొసైటీని ఏర్పరచి టీచర్లకు అవ్వాసప్పాం ఇప్పించినందుకు సెంటర్ కార్యదర్శి షేక్ జిలానీ బాషా కృతజ్ఞత చెప్పారు. ఉపాధ్యాయులకు ఏలోటూ లేకుండా రమణారెడ్డిపాలన సాగిందని వక్తలు అభినందించారు.

ఇతగా టీచర్ల అభిమానం పొందడం విశేషమే!

ఉదయగిరి సూపర్ బజారు

జనవరి ఒకటోతేదీకి ఉదయగిరిలో సూపర్‌బజారు స్థాపించాలనుకొని, వాటాధనం వసూళ్ళు ప్రారంభించారు. 10వేలు వసూలుచేయాలని సంకల్పం. బి. డి. ఓ. శ్రీ వి. వి. సీతారామయ్య నిర్విరామంగా కృషి చేసి రు 7200లు ప్రోగుచేశారు. అందులో సమితిటీచర్లదే మూడన్నర వెయ్యి!

ఉదయగిరి తాలూకాలో 119 రెవిన్యూ గ్రామాలున్నాయి. వాటిలో 91 ఉదయగిరి సమితిలో, 28 వింజమూరుసమితిలో వున్నాయి. వింజమూరుసమితిలోని టీచర్లు కూడా సహకరించి షేర్లు యిస్తే ఆ పది వేలూ జమ అవుతుంది.

తలపెట్టింది మంచిపని; తలా ఒక చెయ్యి వెయ్యాలికదా! కొత్త ఇంగ్లీషు సంవత్సరానికి అనుకొన్నది, కొత్తతెలుగు సంవత్సరానికైనా వచ్చేట్టు చూడండి!

ఇందుకూరుపేట ఇందిరాబ్రిగేడ్

ఇందుకూరుపేట యువకులు 25 తేది శ్రీ వముజాల వెంకటసుబ్బయ్య అధ్యక్షతన సమావేశమై 'ఇందిరాబ్రిగేడ్'ను స్థాపించారు. ఆ బ్రిగేడుకు బోయిపాటి వెంకయ్యనాయుడు అధ్యక్షుడు, తలమంచి పేటయ్య ఉపాధ్యక్షుడు; పేటరామయ్య, పేట వెంకటశేషయ్య కార్యదర్శి సహాయ కార్యదర్శులు; వముజాల వెంకటసుబ్బయ్య కోశాధికారిగా ఎన్నికయ్యారు.

హరికథలు, బుర్రకథలు

నవరసభరితముగా చెప్పబడును.

పలుచోట్ల మన్ననలను పొందిన

మధురగాయిని

కుమారి టి. సి. లక్ష్మీరాజ్యం

భాగవతారిణి

'' తారా సిస్టర్స్ ''

శ్రీ కన్యకాపరమేశ్వరి టెంపుల్ ఎదురుగా

స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2.

ప్రగతి పథంలో మన దేశం

ఇంకా ఎక్కువ మందికి ఇంకా ఎక్కువ వస్త్రం


ధోవతులు, చీరల ఉత్పత్తి 160 మిలియన్ల చ. మీటర్లకు పెరిగింది: ఒక సంవత్సరం క్రితం 100 మిలియన్ల మీటర్లు మాత్రమే ఉత్పత్తయ్యేది.

కంట్రోలు గుడ్డలో 90% సహకార రంగంలోని 28,000 చౌకధర దుకాణాల ద్వారా పంపిణీ అవుతోంది.



దృఢ సంకల్పంతో,
కష్టించి పనిచేస్తే
నిలబడ గలుగుతాం

davp 75/



తయారుచేయువారు—
సెంట్రల్ యింజనీరింగు వర్క్సు - రాజకోట.

సౌత్ డిస్ట్రిబ్యూటర్సు—
ది యిండస్ట్రియల్ స్టోర్సు కంపెనీ - మద్రాసు-1.
12-ఎ. లింగిచెట్టిపేధి

మావద్ద

లీడర్ Leader

మరియు

లిబరల్, జెట్ ఆయిలు యింజనులు
G. E. C. ఎలక్ట్రిక్ మోటార్లు

సరసమైన వెలలకు దొరకును.

5, 6, 8 మరియు 10 హార్సు పవరుగలవి.

మాచే సప్లయిచేయబడు యింజనులు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారిచే అప్రూవ్ కాబడినవి. పేరెన్నికగన్నవి. మాటిమాటికి రీప్లేసుమెంటు అవసరములేనివి.
ఒక సంవత్సరకాలము గ్యారంటీతో సప్లయిచేయబడును.

నెల్లూరు జిల్లా డిస్ట్రిబ్యూటర్సు

విజయా యింజనీరింగు కంపెనీ

16/10, ఉయ్యాలకాలవవీధి - నెల్లూరు - 524001

ఫోన్ : 605

సాఫ్రాట్ ఫైనాన్సు కార్పొరేషన్

15-306 సుబేదారుపేట - నెల్లూరు.

అనందమయినదియు, ఆకర్షణీయమైన మా అదృష్ట పథకం ప్రథమ డ్రా పలితాలు

23.1.76 తేది నెల్లూరు టౌనుహాలులో పురప్రముఖులు, గౌరవనీయులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు, శ్రీ మేనకూరు గోపాల కృష్ణారెడ్డిగారు (జి. ప. ఛేర్మెన్); శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారు ఎం. ఎల్. సి; శ్రీ పి. నాగేశ్వరరావుగారు (మున్సిపల్ స్పెషల్ ఆఫీసరు), శ్రీ ఎం. వేణుగోపాల్‌గారు (డిస్ట్రిక్టు మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా); శ్రీ టి. కోదేశ్వరరావుగారు (డిప్యూటి డైరక్టర్ ఆఫ్ అగ్రికల్చర్) గార్ల న్యాయనిర్ణేతతో జరుపబడిన వ్యథమ డ్రా పలితాలు :

1. 440 చింతగుంట తిరిపాలు రు. 16,116
2. 666 బి. వెంకటనర్సయ్య రు. 4,116
3. 425 మేడా పద్మావతమ్మ ,, 2,116
4. 693 చదలవాడ శ్రీకృష్ణ ,, 1,116

రు 316 వంతున కన్సొలేషన్ రు 116

766	కోకా మాలకొండయ్య	722	బి. భాస్కరనాయుడు	519	ఎ సుబ్బమ్మ	439	ఎస్. అనురాధ
896	మురారిశెట్టి జయరామయ్య	376	వనిపెంట వెంకటరెడ్డి	104	బి. రత్నం	441	ఎమ్. వెంకటేశ్వర్లు
588	పి. చంద్రలీల	54	ఆర్. మస్తానయ్య	507	కె. లింగారెడ్డి	665	బి. చిన్నమ్మ
359	చవనా కొండలరావు	72	వెంకట్రామిరెడ్డి	864	కొంబేటి లక్ష్మమ్మ	667	కె. దశరథరామయ్య
7	సిగిలి పుల్లారెడ్డి	741	నెల్లూరు గోపాలరెడ్డి	165	ఆర్. మాల్యాది	424	పి. సుబ్బరాయుడు
659	బత్తల సుశీలమ్మ	298	కె. బుబులపతి	535	వై. అబ్బిరెడ్డి	426	కె. నారయ్య
45	పామూరు హైమావతమ్మ	197	దూది ముకుందరావు	518	ఎ. సుబ్బమ్మ	692	ఎస్. లలితమ్మ
985	కె. వెంకటకృష్ణానాయుడు	826	సారంగం విజయశంకర్	305	కె. నాగయ్య	694	ఎస్. వెంకటరావు
61	తోట రమణయ్య	780	ఎస్. శ్రీనివాసులు				

ఇట్లు, భాగస్తులు

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot, Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)